ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 10 జూన్, 2025 | పేజీలు :08


# ఉప్పు రమణా రెడ్డి హత్య కేసులో 8 మంది అరెస్ట్



**ప్రజాపక్షం/మల్యాల :** ఇటీవల కొండగట్టులో ఉప్పు రమణ రెడ్డి హత్య కేసులో సోమవారం 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ రఘు చందర్ తెలిపారు.హత్య కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక మల్యాల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వెల్లడించారు.A1 నిందితుడికి,రమణ రెడ్డికి గతం లో పాత గొడవలు ఉన్నట్లు, హోల్డి పంక్షన్ కు రమణ రెడ్డి గొడవ చేయగా A1 హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితులను రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.మృతి చెందిన రమణ రెడ్డి పైన రౌడీ షీటర్ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద 40 వరకు కేసులు ఉన్నట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సీఐ నీలం రవి, ఎస్సై నరేష్,కొడిమ్యాల,పెగడపెల్లి ఎస్సైలు తది తరులు ఉన్నారు.

## నిజామాబాద్ జిల్లాకు

# దక్కని మంత్రి పదవి



రెండేళ్లు దగ్గరికొస్తున్నా ఇన్‌చార్జి మంత్రితోనే సర్దుబాటు

పిసిసి చీఫ్ జిల్లాకు చెందిన వారు కావడమే కారణమా ?

రెడ్డి సామాజిక వర్గం కావడమే కారణమా ?

నిరాశతో మాజీ మంత్రి, అనుచర వర్గం

పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పిసిసి చీఫ్‌కు లేఖ

**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** మంత్రివర్గంలో చోటు దక్కకపోవటంతో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనుచర వర్గం నిరాశకు గురయ్యారు. తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు లేఖ రాశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోపు మంత్రి పదవి గనక ఇవ్వకపోతే నియోజక వర్గంతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అంధకారంలోకి వెళుతుందని లేఖలో తెలుపడం గమనార్హం. జిల్లా అభివృద్ధి చెందాలంటే మాజీ మంత్రి, రాజకీయ సుధీర్ఘ అనుభవం కలిగిన పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కార్యకర్తలు నాయకులు హైదరాబాద్‌లో సుదర్శన్‌రెడ్డిని కలిసి రాష్ట్ర పీసీసీ అధ్యోఉనిగా రాజీనామాలు సమర్పించేందుకు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే రాష్ట్రంలోనే సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఖాయమని జిల్లాలో రాజకీయ నాయకులు కార్యకర్తలు ఊహించారు. పైగా రెడ్డి సామాజికవర్గం రేవంత్‌రెడ్డికి అత్యంత సాన్నిహిత్యం కలిగిన సుదర్శన్‌రెడ్డికి ప్రాధాన్యత కలిగిన మంత్రి పదవి కట్టబెడుతారని ఊహాగానాలు వినిపించాయి. జిల్లాలో పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఉండటంతో పాటు ఆయనది కీలక పదవి కావటంతో జిల్లాకు ఏ మంత్రి పదవి ఇస్తారని జిల్లాకు మంత్రి పదవి రాకపోవడానికి తెర వెనక ఎవరి హస్త ముంది? అనేది ప్రస్తుతం జిల్లాలో హాట్ టాపిక్‌గా నిలిచింది. సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఎమ్మెల్సీగా ఉన్న మహేష్‌కుమార్‌కు ప్రాధాన్యత తగ్గే అవకాశమున్నందున మంత్రి ఇవ్వటం లేదని సుదర్శన్‌రెడ్డి వర్గీయులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారట. జిల్లా అభివృద్ధిలో పేరున్న మాజీ మంత్రి 2009 నుంచి 2014 వరకు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా మెప్పించిన సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల రావటంలో కీలకాపత్ర పోషించినప్పటికీ ప్రాణాహిత చేవెళ్ల గుత్ప ఎత్తిపోతల పథకానికి కారం చుట్టి జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపిన సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవటంతో జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందారు.

**నిరాశలో మాజీ మంత్రి**

**పదవులకు రాజీనామాలు చేసిన నాయకులు, కార్యకర్తలు :**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవటంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిరాశతో ఉన్నట్లు సమాచారం. ఎవరెన్ని చెప్పిన తనకు జరిగిన అన్యాయానికి రాజీనామా చేయనున్నట్లు ముఖ్య అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించినట్లు తెలుస్తుంది.

## ఆపరేషన్ కగార్‌ను

# వెంటనే నిలిపివేయాలి..



కామ్రేడ్ అడెల్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

అంత్రక్రియల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ ఖగారు పేరుతో చేపట్టిన మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఈ కార్యక్రమంలో నేల కొరిగిన అమరుల కుటుంబాలను ఆదుకోవాలని ఇటీవల జరిగిన చత్తీస్గడ్ రాష్ట్ర బీజాపూర్ నేషనల్ పార్క్ అడవులలో ఎన్కౌంటర్ ఆయిన బోథ్ ప్రాంతానికి చెందిన మావోయిస్టు నేత మైలారపు ఆడేళ్లు అలియాస్ (భాస్కర్) అంత్యక్రియలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సాయం అందజేశారు.అనతంరం కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ పరంగా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా పోరాడతానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ ఖగారు పేరుతో అమాయకులైన బహుజనులను కేంద్ర ప్రభుత్వం మట్టు పెడుతుందని శాంతి చర్చలకు అవకాశం ఉన్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని ఈ సందర్భంగా పౌర హక్కుల నేతలు మేధావులు దళితులు గిరిజనులు అందరు ఏకమై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ఈ ఖాగార్ కుబింగును ఆపే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన తో పాటు అంత్యక్రియలో ఆయా పార్టీల నాయకులు,పౌర హక్కుల నేతలు,సామాజిక సంఘాలు,దళిత గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులను

# ఇబ్బంది పెట్టవద్దు

ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు హెడ్ ఆఫ్ ఫారెస్టు ఫోర్స్ డా.సువర్ణకు సిర్పూర్ ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సోమవారం కలిసి పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు రైతులను ఫారెస్టు అధికారులు వేధిస్తున్నారని, ప్లాంటేషన డ్రైవ్ పేరిట మొక్కలు నాటుతాం అని బెదిరిస్తున్నారని సమస్యల పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు.

ఈ విషయమై సానుకూలంగా స్పందించిన పిసిసిఎఫ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పిసిసిఎఫ్‌ను కలిసిన వారిలో మాజీ జడ్పిటిసి ఎల్ములే మల్లయ్య, భాజపా నాయకులు డగే అంకులు ఉన్నారు.



# ప్రభుత్వ కాలేజీల్లోనే మెరుగైన విద్య

### ప్రచారంలో కళాశాల అధ్యాపక బృందం

**ప్రజాపక్షం/ముత్తారం :** పదవ తరగతి పాసైన విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని అందుకోసం ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అడ్మిషన్ తీసుకోవాలని ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం అన్నారు.సోమవారం ముత్తారం మండలంలోని ఓడేడ్,ముత్తారం గ్రామాల్లోని విద్యార్థుల ఇళ్ల వద్దకు తిరుగుతూ విద్యార్థులకు, వారి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు కచ్చితంగా ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లోనైతే నాణ్యమైన విద్యతోపాటు ఫీజులు లేకుండా విద్య, మంచి అధ్యాపకులతో చదువు చెప్పబడుతుందన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కళాశాల అధ్యాపకులు ఇన్చార్జి ప్రిన్సిపల్ లక్ష్మి నరసింహారావు, బన్స్ లాల్,రాజేశం,పూర్ణ చందర్ , లింగమూర్తి, రుక్మ, జెరూష, శ్రీనివాస్, శివదాస్, వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అశోక్, రాజనర్సుతో పాటు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ డిక్లరేషన్‌ను విస్మరించిన ప్రభుత్వం

### ప్రభుత్వ తీరుపై ముస్లిం ఐక్యవేదిక ఆగ్రహం

### మున్సిపల్ ఎన్నికల లోపు తప్పు సరిదిద్దుకోకుంటే అధికార పీఠం నుంచి దించుతాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై ముస్లిం సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నేతలు మాట్లాడుతూ 13.5 శాతం జనాభా కలిగిన ముస్లిం సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి కూడా కేటాయించకపోవడం విస్మరణీయమన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ముస్లిం డిక్లరేషన్‌లోని వాగ్దానాలను కూడా ప్రభుత్వం విస్మరించిందని ఐక్యవేదిక ఆరోపించింది.ఎన్నికల సమయంలో ముస్లిం ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని వారు గుర్తు చేశారు.అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పదవుల కేటాయింపులో ముస్లిం సమాజాన్ని విస్మరిస్తుందని తాము కలలో కూడా ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల లోపు ముస్లిం సమాజానికి కూడా మంత్రి పదవులను కేటాయించి,జరిగిన తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని ఐక్యవేదిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. లేనిపక్షంలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా అయితే అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించామో, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి కూడా ఏకతాటిపైకి వస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ముస్లిం సంఘాల ఐక్యవేదిక సభ్యులు మోయిద్, జహహిద్, రహీం, హాది, రఫీఖుల్లా ఖాన్, షాకీర్, మునీర్, అఖిల్, ఇలియాస్, రహీం, తాజోద్దీన్, యాఖూబ్, మలిక్, జమీరుద్దీన్, జీశాన్ ఆదిల్, సయీద్, షకీల్, జునేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్ :** వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మునురుకాపు అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు.

సోమవారం పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 1947 నుంచి కూడా ప్రతిసారి క్యాబినెట్లో రెండు నుంచి మూడు,నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సందర్భాన్ని గుర్తుచేస్తూ. కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్నూరు కాపులు అందరూ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మున్నూరు కాపులకు రెండు నుంచి మూడు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాజిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు నరేష్ రత్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున డిఈఓ కార్యాలయంలో డివో కు వినతిపత్రం అందజేసి అనంతరమైన మాట్లాడుతూ ఈ నూతన విద్యా సంవత్సరం లోనైనా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని,విద్యార్థుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, గతేడాది మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించిందని,ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని కోరారు.విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లు సకాలంలో ఇవ్వకపోవడం వలన విద్యార్థులు అధ్యయనం లో వెనుకపడిపోతున్నారని, పాఠశాలలు ప్రారంభమైన రెండు రోజుల్లో అన్ని సబ్జెక్ట్ ల బుక్స్ అందరికీ ఇవ్వాలని, చాలా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయని ,వాష్ రూమ్స్ లలో కూడా వాటర్ సప్లయ్ కాకపోవడం వలన నిరుపయోగంగా ఉంటున్నాయని,కొన్ని చోట్ల అసలే ఉండటం లేదని తక్షణమే మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రవైట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజులు దోపిడి అరికట్టాలని, ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు ఎంటెన్స్ టెస్టులు నిర్వహిస్తు యూనివరిఫామ్స్, షూస్, బెల్ట్ , మెటీరియల్ లు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ఆవరణలోనే అమ్మకాలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు పాటించని విద్యా సంస్థలను గుర్తించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు హరీష్, నరసింహ, సిద్ధూ, శివమణి, సాయి విష్ణు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంక్‌లో సీనియర్ సిటీజన్లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల, చౌదరి గూడ గ్రామ పరిధిలో వెలసిన కాలనీలలో చాలా మంది గ్రామీణ వయోధికులు, ప్రభుత్వ రంగ పరిశ్రమ,సింగరేణి,ఆర్ టి.సి సంస్థల్లో పని చేసిన రిటైర్డ్ ఉద్యోగులు నివసిస్తున్నారని, వారిలో చాలా మంది తమ పెన్షన్లు,ఫిక్సెడ్ డిపాజిట్స్, లైఫ్ సర్టిఫికెట్స్ తదితర వ్యక్తిగత లావాదేవీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) కొర్రెముల శాఖ ద్వారా సేవలు పొందుతున్నారని, కొర్రెముల, చౌదరి గూడ డ్వాక్రా, మహిళ సంఘాల రుణాలు, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థుల స్కాలర్ షిప్పులు కూడా ఈ బ్యాంక్ లోనే లబ్ధి చేకూరుతుంది. ఇంతటి రద్దీ గల శాఖలో రెండు కౌంటర్లు ఉండటం వలన ఖాతాదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, సీనియర్ సిటీజన్లు తమ వ్యక్తిగత బ్యాంక్ లావాదేవీలు జరుపుకోవాలంటే రద్దీ కారణంగా చాలా అవస్థలు పడుతున్నారని, నియర్ సిటిజన్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులకు సర్క్యులర్లు, మార్గదర్శకాలను జారీ చేసిందని, బ్యాంకులు స్పష్టంగా గుర్తించదగిన ప్రత్యేక కౌంటర్లు లేదా సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యతనిచ్చే కనీసం ఒక కౌంటర్‌ను కలిగి ఉండాలని సూచించబడిందని ,వీటిలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ



సౌలభ్యం,చెక్ బుక్ సౌకర్యాలు మరియు 70 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దే బ్యాంకింగ్ వంటి ఎంపికలు ఉన్నాయని, సీనియర్ సిటిజన్లు,ఇతర వికలాంగుల అవసరాలను తీర్చడానికి బ్యాంకులు తగిన మౌలిక సదుపాయాలను, తగినంత స్థలం,ఫర్నిచర్, తాగునీరు వంటి సౌకర్యాలను అందించాలని కూడా పేర్కొనబడిందని, వయోధికుల అవసరాలు గుర్తించి సీనియర్ సిటిజన్లకు ఎస్ బి ఐ కొర్రెముల శాఖలో ప్రత్యేక కౌంటర్ తెరవాలని తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్(టాస్కా)కొర్రెముల సెక్టార్ అధ్యక్షులు బంగారి రాజయ్య,ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, ఎం రాజనర్సు, కొట్టే మల్లయ్య, ఎస్ లక్ష్మీ నారాయణ, బంగారి మల్లయ్య, ప్రతాప్ సింగ్, ఎ ప్రభాకర్, సర్జిత్ సింగ్, పిలక్ష్మి కాంత్ రెడ్డి, తదితర వయోధికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చదువు.. పట్టుదలతో మూడు ఉద్యోగాలు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** మారుమూల గ్రామంలో పుట్టి, ఎలాంటి కార్పొరేట్ చదువులు చదవలేదు, ఎలాంటి ట్యూషన్ కి వెళ్లలేదు గ్రామంలోని ప్రభుత్వ బడిలో చదువు పట్టుదలతో మూడు ఉద్యోగాలలో ఎంపికైన సరస్వతి పుత్రుడు మెరుగు రాజేందర్. పూర్తి వివరాలు జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన మెరుగు రాజేందర్ తండ్రి చిన్నతనంలో చనిపోవడంతో నీరుపేద కుటుంబం కావడంతో తల్లి, అన్న కష్టపడి చదివించడంతో తల్లి అన్న కష్టం చూసిన రాజేందర్ ఎలాగైనా వారి కష్టానికి తగిన బహుమానం ఇవ్వాలని నిర్ణయించుకొని



మొదట పోలీసు శాఖలో, తదుపరి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించి విధులు నిర్వహిస్తూనే పట్టుదలతో ఇటీవల విడుదలైన గ్రూప్ 3 కి ఎంపిక య్యారు.

### ఎస్ఐ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యం అంటున్న రాజేందర్ :

కార్య సాధనకు ఒక మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ప్రణాళిక ప్రకారము పని చేస్తే లక్ష్యాన్ని సునాయాసంగా సాధించవచ్చని అందుకే ఆ విధంగా ముందుకు సాగుతున్న కాబట్టే మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించానని ఎలాగైనా ఎస్ఐ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యం అని రాజేందర్ అన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ప్రజల ఆత్మాభిమానాన్నికించపరిచేల ఉన్నాయి



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాక్యాలు తెలంగాణ ప్రజల ఆత్మభిమానాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ద కిషన్ రెడ్డి కించపరిచే విధంగా ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ మోడీ స్కూల్, చంద్రబాబు కాలేజీలో చదివానని రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని అనడం సిగ్గుచేటు తనమని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల్లో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక సీఎం హామీలను తుంగలో తొక్కి నాలుగు కోట్ల ప్రజల ఆత్మాభిమానాన్ని ఢిల్లీ లో తాకట్టు పెట్టి హామీలను ఎగనామం పెట్టడానికే ఈ లాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నా పై కాంగ్రెస్ నాయకుడే దాడి చేయించాడు



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మనుషులను పురమాయించి తనను హత్య చేయించేందుకు యత్నించాడ ముత్తారం మండలం ఖమ్మంపల్లి వాస్తవ్యుడు బొల్లంపల్లి సంతోష్ గౌడ్ ఆరోపించారు. శనివారం రాత్రి మంథనిలో కొందరు దుండగులు బొల్లంపల్లి సంతోష్ గౌడ్ పై దాడి చేశారు. దీంతో అతనికి తీవ్ర రక్తస్రావం కాగా స్థానికులు అతన్ని హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం బొల్లంపల్లి సంతోష్ గౌడ్ సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. తనపై కక్ష గట్టి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మనుషులను పురమాయించి హత్య చేయించుకుందకు యత్నించాడని ఆరోపించాడు.

### సంతోష్ గౌడ్ పై జరిగిన దాడికి నాకు సంబంధం లేదు

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి వాస్తవ్యుడు బొల్లంపల్లి సంతోష్ గౌడ్ పై జరిగిన దాడికి... నాకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు. తనపై సంతోష్ గౌడ్ చేసిన ఆరోపణలకు స్పందించి మాట్లాడారు. సంతోష్ గౌడ్‌ను ఇంత వరకు తాను చూసింది లేదని, అలాంటప్పుడు అతనితో నాకు ఎలాంటి విభేధాలుంటాయని ప్రశ్నించారు. తన కుల దైవంపై ప్రమాణం చేస్తూ ఈ దాడికి తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయంపై తాను విచారణకు సైతం సిద్ధ మని, ఒకవేళ తానే ఈ దాడి చేయించినట్లు తేలితే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికైనా సిద్ధమని అన్నారు. అదేవి ధంగా పోలీసులు ఈ దాడిపై విచారణ చేపట్టి నిందితులను కటినంగా శిక్షించాలని కోరారు.



## కొనసాగుతున్న భూభారతి గ్రామసభలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో భూభారతి గ్రామ సభలు కొనసాగుతున్నాయి.సోమవారం ముత్తారం మండల కేంద్రంతో పాటు మచ్చుపేట గ్రామంలో భూభారతి గ్రామ సభ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి ( భూమి హక్కుల చట్టం 2025) ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు. మోఖా మీద ఉన్న రైతులకు హక్కులు కల్పించడమే భూ భారతి ఉద్దేశం అన్నారు. భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న భూభారతి కార్యక్రమంలో భాగంగా ధరణి పోర్టల్ లో రికార్డులలో తప్పులు జరిగితే సరి చేసుకునేందుకు అవకాశం లేదని, భూ భారతిలో సరిచేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో చదివిస్తేనే పిల్లలకు బంగారు భవిత

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** సర్కారు బడుల్లో చదివే విధ్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి స్వంత ప్రచార వాహనంతో ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ కొత్తగా చేరిన పది మంది విధ్యార్థులకు ప్రోత్సాహకంగా స్కూల్ బ్యాగులు స్వయంగా పంపిణీ చేశారు. శాంతినగర్‌లో జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి అధికారులు, స్థానికులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్‌రెడ్డి మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మేధావులు అన్ని రంగాలకు చెందిన వారు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాలపై దృష్టిసారించిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చింతకుంట శాంతినగర్, గాంధీనగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన నరేందర్ రెడ్డి బాత్రూంలు, వంటశాలల వంటి సమస్యలను సుడా నిధులతో పరిష్కరిస్తామని, క్లాస్‌రూంలు, ప్రహారీగోడకు సంబంధించి కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తానని తెలిపారు. ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, లక్ష్మి నారాయణ, అనిల్ కుమార్, సుజాత, జమీర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అనంతారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ప్రైవేటు పనులకు వినియోగం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** గ్రామీణ పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ ట్రాక్టర్‌లను వినియోగించి గ్రామీణ పల్లెలను పరిశుభ్రంగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్యఉద్దేశం. గ్రామాలలోచెత్తను డంపింగ్‌కు తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనంలాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయాలని, పంచాయతీ సంబధిత పనులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో పంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను, వాటర్ ట్యాంకర్ ప్రభుత్వం మంజూరు చేశాయి కానీ దానికి భిన్నంగా జగిత్యాల రూరల్ మండలంలోని ఓ గ్రామ కార్యదర్శి వైఖరి. **ప్రైవేటు పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ :** జగిత్యాల రూరల్ మండలం అనంతారంలో ప్రైవేటు పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వినియోగించడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనంతారం గ్రామంలో ముదిరాజ్ సంఘ కళ్యాణ మండపంలో హబ్సిపూర్ గ్రామానికి చెందిన వారి పెళ్లి జరుగగా ఆ పెళ్లికి అనంతారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వినియోగిస్తున్నారని ప్రైవేటు పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను గ్రామ కార్యదర్శి వినియోగిస్తున్నారని అనంతారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంలో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలదే తుది నిర్ణయం కావడంతో ప్రైవేట్ పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను గ్రామ కార్యదర్శి ప్రైవేట్ వ్యక్తుల పనులను పంపిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందు నుండి అనంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వైఖరి భిన్నంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ప్రైవేటు పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను పంపిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేటు పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ విషయం పై వివరణ కోసం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వకపోవడంతో అనంతారం గ్రామ ప్రత్యేక అధికారి రాహుల్ రెడ్డి ను సంప్రదించగా నిజానిజాలు తెలుసుకొని బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకుందాం




**ప్రజాపక్షం/రామడుగు:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపిపిఎస్ రామడుగు ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ తిరిగి బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎం.రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు మౌలిక వసతులు, నాణ్యమైన విద్యాబోధన, మధ్యాహ్న బోజన సౌకర్యం కల్పించిందన్నారు. 21 రకాల దివ్యాంగ విధ్యార్థులకు చదువు చెప్పేందుకు ప్రత్యేక ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్‌రావును నియమించినట్లు పేర్కొన్నారు. రామడుగు, కొరతపల్లి, గోలిరామయ్యపల్లి గ్రామాలలో 57 మంది బడీడు విధ్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.హరిత, సిహెచ్ విజయలక్ష్మి, డి.కవిత, స్పెషల్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్‌రావు, రఘువీర్, ఎంపిపిఎస్ రామడుగు కొత్త స్కూల్ హెడ్మాస్టర్ డి.సురేఖ, ఐఈఆర్‌పిఐ తిరుమల, సిఆర్‌పి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విలీనం మానుకోవాలి




**ప్రజాపక్షం/జమ్మికుంట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేత దిశగా చేస్తున్న ఆలోచనల్లో భాగంగానే పాఠశాలలను కుదించాలనే కుట్రలు పన్నుతోందని రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డిలు ఆరోపించారు. జమ్మికుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణుమాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు.. ప్రభుత్వ ఉత్తర్వులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన పిల్లలని, వారికి సమానమైన నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదు తరగతులతో పాటు ఐదుగురు టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఇల్లందకుంట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు, రాగిణి, లహరి, అనూష, ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులున్నారు.

## మంత్రివర్గంలో వాకిటి శ్రీహరికి చోటుపై ముదిరాజ్‌ల సంబరాలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ కులస్తుడైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించడం పట్ల చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ నాయకులు సంబరాలు జరిపారు. మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతూ బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంధర్భంగా మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిసి సంక్షేమ సంఘం నాయకుడు గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగానలో బిసి సామాజిక వర్గంలో అదికంగా 14 శాతం ముదిరాజ్‌లున్నారని, ముదిరాజ్ కులంలో ఉన్న ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని గుర్తించి మంత్రి పదవి కేటాయించడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లకు మంత్రి పదవి కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్నారని ఆయన గుర్తు చేశారు. మూడు మంత్రి పదవుల్లో రెండు ఎస్సీకి, ఒకటి బిసికి కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిందన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో నామినేటెడ్ పదవుల్లో , స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కూన మహేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు పెసరి శ్రీనివాస్, కూన వెంకటేష్, బరిగెల సదానందం, పెసర మొగిలి, బొల్లి రాజ్ కుమార్, పొన్నం కనుకయ్య, శిరవేణి సంపత్, ముద్రవేణి కుమార్, గూడ సతీష్, మౌటం స్వామి, మల్లం అనంత రాములు, పొన్నం మల్లయ్య తదితరులున్నారు.

## బడిబాటలో ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యాన్‌కు ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకుని విధ్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, పాఠశాలలో అందిస్తున్న విద్యాబోధనపై మైకు ద్వారా వివరిస్తూ విధ్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు శ్రీదేవి, మమత, వినోద, మంగ, శ్రీలత, అజయ్, సమత, మెహరున్నీస, ప్రణీత తదితరులున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే ‘భూ భారతి’




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల, నగరం, పాపక్కపల్లె గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికై సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 161 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సును జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న సదానందం సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్‌వో, సర్వేయర్, సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## సామాజిక సమతౌల్యం ఎక్కడ ?

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక సమతుల్యం ఎక్కడ అని, మంత్రివర్గంలో మైనార్టీలకు మొండి చేయి చూపడం చాలా బాధాకరం అని తెలంగాణ టీఎన్జీవోస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎంఏ హమీద్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మంత్రుల పదవుల పంపకంలో సామాజిక సమతౌల్యం అన్న వార్త పతాక శీర్షిక చూసి చాల ఆశ్చర్యానికి గురయ్యానని, ఏ విధమైన సామాజిక సమతౌల్యం పాటించారనే విషయంలో సమాధానం దొరక్క తీవ్ర ఆందోళనకు గురయ్యానని అన్నారు.ప్రస్తుతం తెలంగాణలోముస్లిం సామాజిక వర్గం గత రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితికి పూర్తి మద్దత్తు, సహాయ సహకారాలు అందించి భారత రాష్ట్ర సమితిలో ముస్లిం సామాజిక వర్గానికి సరియైన గుర్తింపు దొరకలేదనే ఒకే ఒక కారణంతో BRS ను కాదని ఈ సారి ఎన్నికల్లో 90% శాతం ముస్లిం సామాజిక వర్గం (కాంగ్రేస్ గత (10) సంవత్సరాల నుండి అధికారానికి దూరమైన) మీకు పూర్తి సహాయ సహకారాలు అందించారని, తెలంగాణ జనాభాలో కేవలం 2.05% శాతం ఓట్ల మెజార్టీతో (Congress 39.40%, BRS 37.35%) ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగిందని, ఇంత చేసిన 13.50% శాతం ఉన్న ముస్లిం సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి కూడ ఇవ్వకుండ సామాజిక సమతౌల్యం ఎలాగో తెలియ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కేవలం ఒకే ఒక్క (1%) శాతం ఉన్న సామాజిక వర్గానికి ఒక మంత్రి పదవి, కేవలం రెండు (2%) శాతం ఉన్న సామాజిక వర్గానికి (1) ఒక మంత్రి పదవి, సుమారుగ 10% శాతం ఉన్న సామాజిక వర్గానికి (4) పదవులు, 10.45% శాతం ఉన్న సామాజిక వర్గానికి రెండు (2) పదవులు ఇచ్చిన కాంగ్రెస్ హైకాండ్ 13.5% శాతం ఉన్న ముస్లిం సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి కూడ ఇవ్వకుండ విస్మరించడం ముస్లిం సామాజిక వర్గానికి చేసిన క్షమించరాని ద్రోహమని, ఇప్పటికైనా కాంగ్రెస్ హై కమాండ్, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి మైనార్టీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అధిక ధరలకు విత్తనాలు, ఎవురులు అమ్మితే చర్యలు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్‌:** ఫర్టిలైజర్ షాపుల యజమానులు విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని సిఐలు ప్రశాంత్ రావు, వరణ్ ప్రసాద్‌లు హెచ్చరించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలోని హనుమాన్ ట్రేడర్స్‌లో ఎరువులు, విత్తనాలను వారు ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, బిల్‌బుక్‌లను పరిశీలించారు. ఇందులో భాగంగా సీడ్ కంపెనీల పిసిలను చూసి ఏ విత్తనాల పిలు లేవో వాటి స్టాక్‌ని చూసి స్టాప్ సేల్ ఇవ్వడం జరిగింది. పిఓస్ మిషన్ ఎరువులను ఏ విధంగా పంపిణి చేస్తున్నారో చూసి ఎక్కడ తేడాలు ఉన్నాయో మండల వ్యవసాయాధికారి రామకృష్ణకు తెలిపారు. ఓ ఫామ్స్ ఎంట్రి లేని స్టాక్‌ని చూసి వాటికి స్టాప్‌సేల్ ఇచ్చారు. ఈ తనిఖిలో భాగంగా రూ. 1,15,000 విత్తనాలకు, 3,06,000 రూపాయల స్టాక్ (ఫర్టిలైజర్) ఎరువులకు అన్ని రికార్డులను పరిశీలించి స్టాప్‌సేల్ ఇచ్చారు. ఈ తనిఖీలో సిఐలు, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

## కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్‌:** మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది. కళాశాలలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుంది. కళాశాలలో నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో అనుభవజ్ఞులైన అధ్యాపకులచేత ఉచిత విద్యను అందించడానికి కళాశాల సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని ఉమ్మడి దిలావర్‌పూర్ మండలంలోని పదవతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరడం జరిగింది.గత వార్షిక పరీక్షలలో కళాశాల రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ కళాశాలల విభాగంలో పదవ ర్యాంకు సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ ఏజీఎంసీ పి.ఆనందం, లైబ్రేరియన్ శ్రీదేవి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔషధాలను సరిపడేలా కార్మికులకు సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థలోని కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల సరఫరా చేసే ఔషదాలు సరిపడా అందించాలని ఎఐటియూసి డిమాండ్ చేసింది. గత రెండు నెలల నుండి కార్మికులకు ఔషధాలు అందించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియూసి) ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని ఏరియా ఆసుపత్రి డివైస్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర నారాయణలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న కార్మికులు వారి కుటుంబ సభ్యులకు, పదవీ విరమణ పొందిన కార్మికులకు ప్రతీ నెల దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన ఔషధాల గత 2 నెలలుగా పూర్తిస్థాయిలో సరఫరా లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన నేటికి సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ఔషధాలు పూర్తిస్థాయిలో సరఫరా లేకపోవడం వల్ల నెలకు ఇవ్వాల్సిన ఔషధాలను 10 రోజులకు కుదించి ఇస్తున్నారని, దీనివల్ల కార్మికులు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి ఔషధాలను వెంటనే పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యాక్షులు ఇప్పకాయల లింగయ్య, మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యాక్షులు భీమనాథుని సుదర్శన్, నాయకులు బట్టు, సంపత్, అఫ్రోజ్ ఖాన్, అడ్డు శ్రీనివాస్, గజ్జి రమేష్, సురేష్ పాల్గొన్నారు.

## కగార్ పేరుతో అమాయకులను చంపడం సరికాదు

### కామ్రేడ్ ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం అదుకునేలా ఒత్తిడి తీసుకొస్తా : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ప్రజాపక్షం/బోథ్‌:** బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. వారి అంతక్రియలు సోమవారం స్వగ్రామం పొచ్చరలో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ.10వేలు ఆర్థిక సహాయ అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి మాజీ ఉద్యమం నేతలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అతను చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.పీడిత వర్గాలకు ఎప్పుడు వెన్న అంటూ ఉండేవాడని 30 ఏళ్ల పాటు ఉద్యమ బాటలో నడిచిన గొప్ప త్యాగశీలి అని అతన్ని స్ఫూర్తిగా అందరికీ ఆదర్శం అన్నారు. ఆపరేషన్ కగార్‌ను ఆపి శాంతియుత చర్చలకు పిలవాలని మానవ హక్కుల సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, బోథ్ సిపిఐ సభ్యులు ప్రజా సంఘాలు ఉద్యమ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి భూమి పూజ



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్పూర్ శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద గోవుల సంరక్షణ కొరకు గోశాల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్ మాట్లాడుతూ దాతల సహకారంతో గోశాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోడెలు సరియైన షెడ్డు లేక అవస్థలు పడుతున్నాయని, గోసంరక్షణ ద్వారా నరసింహక్షేత్రం మరింత ఆధ్యాత్మికత తోడవుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా దిలావర్పూర్ ఎస్సై రవీందర్ పాల్గొని గోవుల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవో భూమయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాయందర్ సభ్యులు నర్సారెడ్డి,నరేష్ రెడ్డి,దమ్మ మహేష్ శ్రీకాంత్ లక్ష్మి నరసయ్య, పాలకమండల సభ్యులు సూర నవీన్, పూదరి శివ, వన్నె పన్నిశివ, గట్టుకాశీనాథ్, నరసయ్య, జాదవ్ విట్టల్, శ్రీకాంత్, లక్కామ్రెడ్డి, సాయిగైని దేవేందర్ పాల్గొన్నారు.

## పోల్‌టాక్స్ నూతన విధానాన్ని రద్దుచేయాలి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరోజ్ గార్డెన్‌లో జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నూతన పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో కేబుల్ ఆపరేటర్లు కొట్టుమిట్టాడుతూ జీవనం కొనసాగిస్తున్నారని నూతన పాలసీల ద్వారా వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. కేబుల్ ఆపరేటర్లకు కేబుల్ వైర్ సవరణ కొరకు సమయం ఇవ్వాలని, కేబుల్ ఆపరేటర్లకు క్యాటరిగి 1 కింద గుర్తించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కేబుల్ ఆపరేటర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించి కేబుల్ ఆపరేటర్లకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై త్వరలో కార్యాచరణ రూపొందించి ఉద్యమించడం జరుగుతుందన్నారు.

### కేబుల్ ఆపరేటర్ల అడ్‌హక్ కమిటీ ఎన్నిక

కేబుల్ ఆపరేటర్ల హడక్ కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేబుల్ ఆపరేటర్ సంఘం ముఖ్య సలహాదారులుగా అల్లూరి లోకేష్, అబ్దుల్ రహమాన్, కన్వీనర్‌గా సాజీద్, కో కన్వీనర్‌గా జుంగోని అశోక్ గౌడ్, సభ్యులుగా అబ్దుల్ వహిద్ ఖాన్, దిలిప్, కిరణ్, స్వప్న, సంపత్, జమిల్, సాయి, కృష్ణ, నగేష్‌లను ఎన్నుకున్నారు.

## బిసిలకు మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయం

**ప్రజాపక్షం/జన్నారం:** బిసిలకు మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని బిసి సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కడార్ల నర్సయ్య అన్నారు. జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురికి మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, మంత్రులు బిసి ఉద్యమంలో భాగస్వాములై ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరసగౌడ్, జన్నారం మండల బీసి సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యాక్షుడు ఐలవేణి రవి, పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యదర్శి దాసరి శ్రీనివాస్, జన్నారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదరహిత నెలగా జూన్ మాసం



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి ఏరియా వర్క్ షాప్‌లో ప్రమాద రహిత (ఫాటల్ ఫ్రీ జూన్ 2025) మాసంగా మార్చడానికి ఉద్యోగులందరూ రక్షణతో పని చేయాలని జిఎం జి. దేవేందర్ కోరారు. వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో జిఎం పాల్గొని మాట్లాడారు. ప్రతీ సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలు ఏదో ఒకటో ఘనప్రమాదాలు జరిగి కార్మిక మండలి సంభవిస్తున్నాయని ప్రమాదాల నివారణకు గత మూడు సంవత్సరాలుగా ప్రతీ జూన్ మాసంలో పాట ఫ్రీ జోన్ పేరుతో ఉద్యోగులు రక్షణపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని ఉద్యోగులు రక్షణతో కూడిన పని చేయాలని ఉద్యోగుల రక్షణ పై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉద్యోగులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టి బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్, ఏజిఎం ఇఅండ్ ఎం మందమర్రి ఏరియా వై. వెంకటరమణ, ఏరియా సేఫ్టి ఆఫీసర్ మాటూరి రవీందర్, వర్క్‌షాప్ ఇచార్జి వి. ధూప్ సింగ్, ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, ఫీట్ కార్యదర్శులు వర్క్ షాప్ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల కోసం హెల్త్ క్యాంపు



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి మున్సిపాలిటిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్య దృష్ట్యా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ టి. రాజలింగు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్, డాక్టర్ విష్ణుతేజలు మాట్లాడుతూ రోగ లక్షణాలు లేకపోయినా ప్రతీ నెల క్రమ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటిలోని పారిశుధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రతీ నెల ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## ఆర్జియుకెటికి భారీగా దరఖాస్తులు

10రోజుల్లో 10,000 దరఖాస్తులు



**ప్రజాపక్షం/బాసర :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసర (నిర్మల్ జిల్లా) మహబూబ్‌నగర్ క్యాంపస్‌లకు దరఖాస్తులు భారీగా వస్తున్నాయి.దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన పది రోజుల్లోనే 10,000 కు పైగా దరఖాస్తులు అందినట్లు ఆర్జీయూకేటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఏ.గోవర్ధన్ మీడియా ద్వారా తెలిపారు.గతంతో పోలిస్తే ఈ సారి దరఖాస్తులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని యూనివర్సిటి అధికారులు అంచనా వేస్తున్నారు.బాసర ఆర్జీయూకేఈలో 1500 సీట్లు,మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి.దరఖాస్తు గడువుకు మరో 12 రోజులు ఉన్నందునప్రస్తుత దరకాస్తుల సంఖ్య మరింత రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## నూతన మంత్రులను కలిసిన డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నూతనంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి,అడూరి లక్ష్మ ణ్ లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు కోసం పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీఎం రేంవత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లు కృషి చేస్తున్నారని అన్నారు.

## భూభారతి గ్రామసభలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కాండ్లీ గ్రామంలో ఎమ్మార్వో సర్ప రాజ్ రెవెన్యూ సిబ్బందితో ఈ నెల 3 తారీకు నుండి 20వ తారీకు వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి రెవెన్యూ చట్టం 2025 కార్యక్రమాన్ని నిర్వహించడంతో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రైతుల యొక్క భూములకు సంబంధించిన హద్దులు పట్టా పాస్బుక్కుల పైన భూ యజమానుల కుటుంబం కు సంబంధించిన ఇంటి పేర్లు ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరి చేసుకోవచ్చు సాదా బైనమా భూములలో అయినా ఎటువంటి మార్పులు ఉన్న సరి చేసుకోవచ్చు గ్రామ సభల్లో హాజరుకాని రైతులు మండల కార్యాలయానికి రైతులు మండల కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లలిత నాయకులు రమేష్ గంగయ్య గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

పేదలు సాగుచేసుకుంటున్న భూముల్లో

# కందకాలు తొవ్వడం ఆపాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** జిల్లాలో పోడు భూములు,సాగు చేసుకుంటున్న గిరిజనులు గిరిజనేతరు లు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ పేదలు జీవనంగడుపుతున్నారు.ఇటీవల వర్షాలు కురవడంతో భూములు సాగు చేసుకుంటున్న పేద ప్రజలను ఫారెస్ట్ అధికారులు వారి భూముల్లో కందుకాలు తవ్వుతూ ట్రించీలు కొడుతూ రైతులను బలవంతంగా దౌర్జన్యం ఆపాలని పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం అయినది.ఈ సందర్భంగా కే.రాజన్న మాట్లాడుతూ సారంగాపూర్ మండల్ జౌలిగ్రామంలో గత 50 సంవత్సరాల నుండి పేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకొనుటకు ఫారెస్ట్ అధికారులు కందుకాలుతవ్వి భూముల నుండి తరిమివేయడానికి కుట్రలు పన్నుతున్నారు.భయభ్రాంతులకు గురి చేస్తున్నారు,పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని అలాగే ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలు ఆపి పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్.రామ లక్ష్మ ణ్ సాయినాథ్,సుదర్శన్,గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

వారంరోజుల్లో జొన్న రైతులకు

# కొనుగోలు డబ్బులు అందజేత: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భైంసా :** వారం రోజుల్లో జొన్న రైతులకు కొనుగోలు డబ్బులు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్,మార్కెటింగ్ ఎం.డి శ్రీనివాస్ రెడ్డితో ఫోన్లో మాట్లాడటం జరిగిందన్నారు.ఖరీఫ్ ప్రారంభం అయినా తరుణంలో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు.

## ఇందిరా మహిళాశక్తి భవనాలను త్వరగా పూర్తిచేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నవంబర్ నెలలోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క సూచించారు. హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావుతో కలిసి మంతిర సీతక్క బడిబాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువులోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్థవంతంగా నిర్వహించాయని ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు స్టిచ్చింగ్ పూర్తయిందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 12న పాఠశాలల పునఃప్రారంభోత్సవం పండగ వాతావరణంలో జరగాలని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఆర్‌డీఓ సాయగౌడ్, డీఈఓ అశోక్, జిల్లా సంక్షేమాధికారి రసూల్ బి, డీపీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామకార్యదర్శి మృతికి నివాళులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఖమ్మం జిల్లా రామచంద్ర బంజారా గ్రామ పంచాయతీ కార్యదర్శి బానోత్ సోనాలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సోనాలి కి ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## 'జనంసాక్షి' ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి పరిసరాల గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేయగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎటువంటి సంబంధం లేని జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు టియుడబ్ల్యూయు(ఐజెయు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్,ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్యలు మాట్లాడుతూ పర్యావరణనికి,జలకాలుష్యనికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలను ప్రచురిస్తే జీర్ణించుకోలేని ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరీతంగా హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న సమయంలో జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా కేసులు బనాయించడం సరైంది కాదని,అది ముమ్మాటికి ప్రశ్నించే వారి గొంతు నొక్కడమేనని మండిపడ్డారు.ఎడిటర్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూసల పొశెట్టి,గుమ్మల అశోక్,యోగేష్ శర్మ,కూన రాజు,కైలాష్,రామొల్ల రాజేశ్వర్,జల్ద మనోజ్,సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి..

జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు తొందరగా పూర్తి చేయ లేని జిల్లా విద్యాశాఖ అధికారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయం కల్పించాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ డిమాండ్ చేశారు.ఈ రోజుతో బాడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకీ స్కూల్ ప్రారంభం అయ్యే సరికి సకలం లో పట్యపుస్తకాలు అందించాలి.విద్యార్థులకి కూర్చోవడానికి డెస్క్ బెంచీలు స్కూలలో ఏర్పాటు చేయ్యాలి విద్యాసంస్థల్లో ఉన్న చిన్నపాటి మరమత్తులు ఉంటే తొందరగా చెపించాలని ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలి,గుర్తింపు లేని ప్రయివేటు విద్యాసంస్థలనీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయ్యాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ జిల్లా నాయకులు ననిమినోల్ల భోజన్న శ్రీనివాస్ నవీన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి: 9మంది అరెస్టు



**ప్రజాపక్షం/భైంసా:** భైంసా పట్టణంలోని సోనా చాంది మార్కెట్ పరిధిలో సోమవారం పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. స్థానికంగా జరుగుతున్న పేకాట స్థావరంపై పోలీసులకు ముందుగానే సమాచారం అందడంతో, ప్రత్యే బృందాన్ని ఏర్పాటుచేసి ఈ దాడిని నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 9 మంది పేకాటగాళ్లను అరెస్ట్ చేశారు. పేకాట స్థావరం నుంచి రూ.20 వేల నగదు,సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు ఈ పేకాట స్థావరంపై గత కొన్నిరోజులుగా నిఘా పెటిటనట్లు తెలిపారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు పట్టణ యువతను దారి తప్పిస్తున్నాయని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని పోలీస్‌లు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఇలాంటి సంఘటనలు ఉన్నచోట సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షకాలం నేపథ్యంలో రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భైంసా :** వర్షకాలం నేపథ్యంలో గుంతల మయమైన రోడ్ల వల్ల ప్రజానికానికి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే పవార్ రమరావ్ పటేల్ ఆదేశించారు.తక్ష ణమే నివేదిక లు ఇవ్వాలని ఎక్కడైతే వంతెనలు,అవసరమో గుర్తించాలని సూచించారు.ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులు కలగకుండా,ఆర్టీసీ బస్సులు,ఆటోలు నడిచేలా గుంతలు పూడ్చలన్నారు.మండలాల వారిగా పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లతో సమస్య విషయమై చర్చించారు.మరమ్మత్తులకు ఎంత అవసరమో తక్ష ణమే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.సమావేశంలో పంచాయత్ రాజ్,ఇ.ఇ. చందుజాదవ్‌తో పాటు అన్ని మండలాల ఎ.ఇ లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగపరచి విధ్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆద్వర్యంలో డీఈవో కార్యాలయ సూపరిండెంట్ నరసింహ స్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ మాట్లాడుతూ గతేడాది మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేమిపై ఫిర్యాదుల నేపధ్యంలో ఈ యేడాది సరైన నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విధ్యార్థులకు ఇచ్చే అన్ని సబ్జెక్టుల పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పాఠశాలలు ప్రారంభమైన రెండు రోజుల్లో ఇవ్వాలన్నారు. సకాలంలో ఇవ్వకపోవడంతో విధ్యార్థులు అధ్యయనంలో వెనుకబడిపోతున్నారని పేర్కొన్నారు. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సరఫరాలో సమస్యలున్నాయని, వాష్‌రూంలలో వాటర్ సప్లై కాకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయన్నారు. కొన్ని చోట్ల అసలే లేవన్నారు. తక్షణమే సమస్య పరిష్కరించాలన్నారు. మరోవైపు ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీపై విద్యాశాఖ దృష్టిసారించాలన్నారు. ఫస్ట్‌క్లాస్ విధ్యార్థులకు ఎంట్రెన్స్ టెస్టులు నిర్వహిస్తున్నారని, యూనిఫామ్స్, షూస్, బెల్ట్, మెటీరియల్‌లు నిబంధనలకు విరుద్దంగా పాఠశాల ఆవరణలోనే అమ్మకాలు చేస్తున్నారన్నారు. వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలను పాటించని విద్యాసంస్థలను గుర్తించి రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు మెరుపర్చడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎస్‌యు నాయకులు ఇరువురాల కళ్యాణ్, నవీన్, సంపత్, రాహుల్ పాల్గొన్నారు.

## మేము అండగా ఉంటాం మీరు అక్రమంగా దందాలు చేసుకోండి?



**ప్రజాపక్షం /మల్లాపూర్:** పగలు రాత్రి తేడా లేకుండా మండల వ్యాప్తంగా ఉన్న గోదారి వాగులు వంకలు, గుట్టలను తవ్వుతూ అక్రమంగా మట్టి దందా, ఇసుక మాఫియా ఇసుక దందాలు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మీ అక్రమ దందాలకు మేమే అండగా ఉంటాం మీరు దర్జాగా చేసుకోండి అనే ధోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు, వందలాది ట్రిప్పుల ట్రాక్టర్ల మట్టి అక్రమంగా రోడ్డు ఎక్కుతున్న పట్టుకునే నాధులే కరువయ్యారు. నిత్యం గ్రామాల్లో అక్రమ ఇసుక దందా తొ పాటు, జెసిబి లు, ప్రోక్లైన్ల సహాయంతో మట్టి మాఫియా గుట్టలను కరిగిస్తూ అక్రమంగా దందాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కానీ అధికారులు మాత్రం చుట్టపు చూపుగా చూస్తూ వదిలేయడంతో వీరి అక్రమ దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఏలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న అక్రమ ఇసుక దందా, మట్టి దందాలపై మండల స్థాయి అధికారులు దృష్టి సారిస్తే ప్రకృతి వనరులను కాపాడిన వారవుతారని పలువురు యువకులు బాహాటంగానే కోరుతున్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** భక్తుల ఆరాధ్య దైవంగా, ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరజల్లుతున్న శ్రీ కనక సోమేశ్వర కొండపై ఉన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం చెందిన గూడూరి ప్రవీణ్ కుమార్ లావణ్య దంపతులు స్వామివార్లను దర్శించుకున్న భక్తులకు కొండ కింద ఆలయ అభివృద్ధి కమిటీ సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న యాదవ్, ఉపాధ్యక్షుడు ఇల్లెందుల తుక్కారాం, కమిటీ సభ్యులు ముష్కరి రమేష్ భక్తులు తదితరులున్నారు.

## బిల్లులు చెల్లించకుంటే తాళాలు వేసి నిరసన చేస్తాం"



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మన ఊరు మన బడి కార్యక్రమంలో చేసిన పనులకు రెండు సంవత్సరాల నుండి బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని, తమ బిల్లులు చెల్లించకుంటే నిర్మించిన భవనాలకు, తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేపడుతామని మన ఊరు మన బడి పనులు చేపట్టిన గుత్తేదారులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో రమేష్ కు అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మన ఊరు మనబడి లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 15 రోజుల్లో రావాల్సిన బిల్లులను తక్షణమే చెల్లించాలని లేనియెడల కుటుంబ సభ్యులతో సహా నిరసనలు చేపట్టి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగురామా గౌడ్, కదుర్క నరసయ్య, బిట్ల నరేష్, అలిశెట్టి రవి, సయ్యద్ హైదర్ నాగరాజు, నర్సింగారావ్, గంగారెడ్డి, మోహన్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ లు కాంట్రాక్టర్లు తదితరున్నారు.

## మోదీ, బండి సంజయ్ పదవి ఏడాది పూర్తి సందర్భంగా బిజెపి సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ల పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సంధర్భాన్ని పురస్కరించుకుని బిజెపి జిల్లా శాఖ ఆద్వర్యంలో సోమవారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో సంబరాలు చేపట్టారు. టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యిందని తెలిపారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలన విజయవంతంగా సాగిందన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే సూత్రంతో మోడీ ప్రభుత్వం అద్బుతాలను చేసిందన్నారు. దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రపంచలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందన్నారు. ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్, వర్క్ సంస్కరణలతో భారతదేశ ఖ్యాతి విశ్వంలోనే మార్మోగిపోతుందన్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మి నారాయణ, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి సంపత్‌రావు, వాసుదేవరెడ్డి, భాస్కరాచారి, బోయినిపల్లి ప్రవీణ్‌రావు, కన్నెబోయిన ఓదెలు, పుప్పాల రఘు, దండు కొంరయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఎన్నం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వాసులకు జాతీయ నంది అవార్డుల ప్రధానం




**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ ఫార్మేషన్ డే, పర్యావరణ దినోత్సవం, నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే సంధర్బంగా తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి.సి.ఎస్.వల్లూరి ఫౌండేషన్, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సంయుక్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులైన నిష్ణాతులందరినీ గుర్తించి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ బంగారు నంది అవార్డులతో సత్కరించింది. ఈ సంధర్భంగా వైద్యరంగంలో విశేష సేవలందిస్తున్న స్థానిక వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ప్రభుత్వ విభాగంలో ఇంజనీర్‌గా సేవలందిస్తున్న ఈద కుమారస్వామిని, ప్రైవేట్ విభాగంలో ఇంజనీర్‌గా విశేష సేవలందిస్తున్న కోల అన్నారెడ్డిని మాజీ మంత్రి, సినీ ప్రముఖులు బాబు మోహన్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, ఆచార్య దైవిజ్ఞ శర్మ, మల్కాజ్‌గిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ, సిని ప్రముఖులు దొరై స్వామి, దర్బార్ చంద్రశేఖర్ చేతుల మీదుగా బంగారు నంది అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులతో పాటు వివిధ రంగాల్లో సేవలందించిన వారు, కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ఫౌండేషన్, జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒకే ఇంట్లో మూడు పోర్షన్ లలో దొంగల బీభత్సం ఇంట్లో ఉన్న డబ్బులు, వెండి, ఎల్ఈడి టీవి సౌండ్ సిస్టమ్ ఎత్తుకెళ్లిన దొంగలు. ఎలాంటి ఆనవాళ్లు ఏర్పడకుండా ఉండేందుకు ఇల్లంతా కారం పొడి చల్లి వెళ్ళిన దుండగులు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మిట్టపేల్లి రాజేందర్ రావు తిమ్మాపూర్ గ్రామ చివరులో నివాసం ఉంటున్నారు. అదే ఇంట్లో మొదట ఆస్తులో రెండు కుటుంబాలు రెంటు కుంటున్నారు.ఆదివారం రోజున ఫంక్షన్ ఉండగా ఇంట్లో ఉండే మూడు కుటుంబాలు వెళ్లగా రాత్రి కురిసిన వర్షం కారణంగా రావడానికి వీలు లేకపోవడంతో ఎవరు రాలేకపోయారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో మూడు పోర్షన్ లలోని బీరువా, వస్తువులు, బట్టలు, చిందర వందరగా పడి ఉండడం గమనించి జగిత్యాల రూరల్ పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి పరిశీలించి ఇంటి యజమాని రాజేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

## రొల్ల వాగు ప్రాజెక్ట్ అటవీ అనుమతుల నివేదిక కేంద్రానికి నివేదించండి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటిక్ ఫారెస్ట్ (పి.సి.సి.ఎఫ్) సువర్ణ ఐఎఫ్ఎస్ సోమవారం రోజున వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో మంజూరైన రోళ్ళ వాగు ప్రాజెక్టు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దాదాపు 20 కోట్ల రూపాయల నిధులు ఇప్పటికే అదనంగా విడుదల చేసి, రివైజ్ ఎస్టిమేట్ కూడా విడుదల చేయటం జరిగిందనీ దాదాపు కాంట్రాక్ట్ పనులు పూర్తి అయ్యాయనీ ప్రాజెక్ట్ కు అటవీ శాఖ అనుమతులు కూడా చాలా ముఖ్యమని 800 ఎకరాల అటవీ భూమి ముంపునకు గురవుతుంది కాబట్టి అటవీ శాఖకు వేరే చోట అడవుల పెంపకానికి జిల్లా కలెక్టర్ పరిశీలించి 800 ఎకరాల భూమిని అటవీ శాఖకు కేటాయించడం జరిగిందనీ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. ఎంపీ అరవింద్ ని మూడు రోజుల క్రితం హైదరాబాద్ లో కలిసి ప్రాజెక్ట్ అటవీ అనుమతుల నివేదిక డిల్లీ పంపిన వెంటనే అటవీ పర్యావరణ అధికారి ఫారెస్ట్ మంత్రితో మాట్లాడి అనుమతులు వచ్చే విధంగా చూడాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ తో మాట్లాడి అనుమతులు ఇవ్వడానికి చొరవ తీసుకుంటానని ఎంపీ అరవింద్ హామీ ఇచ్చారని సంజయ్ కుమార్ తెలిపారు.

## నేడు ధర్మపురికి మంత్రి అడ్లూరి రాక

**ప్రజాపక్షం / ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం నియోజకవర్గంలో తొలిసారి అడుగుపెట్టనున్నారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికేందుకు ధర్మపురి మండల నాయకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని పత్తిపాక x రోడ్ నుండి ధర్మారం,వెల్గటూర్ మండలాల మీదుగా ధర్మపురి కి చేరుకుని తొలుత శ్రీ లక్ష్మి నృసింహ స్వామిని దర్శించుకోనున్నట్లు పార్టీ మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో మంత్రివర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు చోటు కల్పించాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు తోట సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం మున్నూరు కాపు సామాజిక వర్గంపై దృష్టి సారించి ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి మున్నూరు కాపుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటునందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆలూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన సంస్థ, రుద్రూర్, సౌందర్య, అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల రుద్రూర్ కె. వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, తడి పొడి సాగు విధానం ద్వారా నీటి పొదుపు, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందుల వినియోగం, పంట వైవిధ్యీకరణతో సుస్థిర ఆదాయం పొందే మార్గాలు, రసీదు సంరక్షణతో నష్టపరిహారం సాధ్యమయ్యే అంశాలపై వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం అవసరం పట్ల కూడా అవగాహన కల్పించారు. చెట్లు వాతావరణ మార్పులను నియంత్రించడంలో కీలకంగా ఉంటాయని, వాటి వల్ల జీవవైవిధ్యం, భూగర్భ జలాల నిలువ మెరుగవుతాయని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, వసుధం, విడిసి ఛైర్మన్, వెటర్నరీ డాక్టర్ సందీప్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి, గ్రామ అభ్యుదయ రైతులు విజయ్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, మల్లయ్య, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## నవీపేట్‌లో 108ఏళ్ల బామ్మ కన్నుమూత



**ప్రజాపక్షం/ఏడపల్లి :** మూడు తరాలను చూసిన పుప్పాల బుచ్చమ్మ నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన పుప్పాల బుచ్చమ్మ (108) సోమవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. మూడు తరాల వారసులను చూసిన ఆమె మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుచ్చమ్మ వారం రోజుల క్రితం వరకు తన పనులు తానే చేసుకుంటూ ఎటువంటి కాళ్ల కీళ్ల నొప్పులు లేకుండా పూర్తి ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అయితే ఆమె అనారోగ్యానికి గురై ఆకస్మాతుగా మృతి చెందారన్నారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. శతాధిక వృద్ధురాలైన బుచ్చమ్మ మృతి పట్ల గ్రామస్తులు, బంధువులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భూ భారతి సర్వేను పరిశీలించిన ఆర్‌డిఒ రాజేందర్


**ప్రజాపక్షం/ఏడపల్లి:** నవీపేట్ మండలం మహంతం గ్రామంలో జరుగుతున్న భూ భారతి సర్వే పనులను ఆర్‌డీఓ రాజేందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే పురోగతిని పరిశీలించిన ఆయన డిప్యూటీ తహసీల్దార్ రంజిత్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ రాజేందర్ మాట్లాడుతూ.. భూ భారతి సర్వేకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఏమైనా సలహాలు, సందేశాలు వస్తే వెంటనే పూర్తి వివరాలను వారికి తెలియచేయాలని సూచించారు. సర్వే పనులు వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహిళను రిమాండ్‌కు తరలించిన పోలీసులు



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణ ప్రాంతంలో మోసానికి పాల్పడిన ఓ యువతిని అరెస్టు చేశామని పట్టణ ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ తెలిఆరు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మే 30న పబ్బులేటి సోనీ ప్రత్యూష అనే యువతి తాను అనాథ అని తన అకౌంట్‌లో పది లక్షలు ఉన్నాయని బ్యాంక్ కి వచ్చిన నాగన్‌పల్లికి చెందిన శ్రీనివాస్ దంపతులని నమ్మించి మోసం చేసిందన్నారు. సోని ప్రత్యూష అకౌంట్ నుంచి వారి అకౌంట్ కి పది లక్షలు పంపుతానని చెప్పి ఆ డబ్బును తీసి ఇవ్వమని వారిని కోరగా, అందుకు వారు ఒప్పుకొని రాత్రి ప్రత్యూషను శ్రీనివాస్ ఇంటికి తీసుకెళ్లారని తెలిపారు. రాత్రి సమయంలో యువతి అకౌంట్ నుంచి వారి అకౌంట్‌లో డబ్బులు వేస్తానని అలా చేయడానికి శ్రీనివాస్ భార్య అకౌంట్ నంబర్, ఏటీఎం కార్డు నంబర్, పిన్ నంబర్, సిమ్ కార్డు ఇవ్వమని చెప్పగా, వారు వివరాలు సోనీకి ఇచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్ దంపతుల అకౌంట్ నుంచి పబ్బులేటి సోనీ ప్రత్యూష 7,49,500 రూపాయాలు ట్రాన్స్‌ఫర్ చేసుకొని, బిరేంద్ర నరేష్ సహాయంతో బ్యాంక్ లో నుంచి డబ్బులు తీసుకొని పరారీ అయ్యిందన్నారు. ఈ విషయమై శ్రీనివాస్ దంపతులు బోధన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పబ్బులేటి సోనీ ప్రత్యూష ని పట్టుకొని ఆమె నుంచి 3,80,000రూపాయల నగదు, రెండు ఐ ఫోన్‌లు, ఒక ఒప్పు ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. బ్యాంక్‌లలో గుర్తు తెలియని వ్యక్తుల చేత డబ్బులు లెక్కించడానికి ఇవ్వకూడదని ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ తెలిపారు.

## పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి అమిత్‌షాకు ఆహ్వానం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జాతీయ పసుపుబోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షాను జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి ఆహ్వానించినట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిసారు. జూన్ చివరి వారంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, త్వరలోనే తేదిని ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి అధికారిక ఆహ్వానాన్ని అందజేశామని, దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్‌షా మన స్ఫూర్తిగా అంగీకరించారని ప్రకటించడానికి సంతోషిస్తున్నాని అరవింద్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా, జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారని, ఇది దేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ, ప్రపంచ మార్కెట్ యాక్సెస్ కొత్త శకానికి ప్రతీక అని తెలిపారు. నిజామాబాద్‌లో బోర్డు దాని ప్రధాని కార్యాలయం ఏర్పాటు, ప్రధాన మంత్రి మోడీ దార్శనిక నాయకత్వంలో రైతుల గొప్పతనాన్ని పెంచుతూ గౌరవించటానికి దీర్ఘకాలంగా పెండింగ్‌లోని వాగ్దానాలను దృఢ సంకల్పం సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.

## పెన్షన్ ఇప్పించండి సారూ...

### రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నాను. వికలాంగుల పెన్షన్ ఇప్పించండటూ బాధితుడు జిల్లా కలెక్టరేట్‌కు వచ్చాడు. వివరాలిలా ఉన్నాయి. నవీపేట్ మండలం మహంతం గ్రామానికి చెందిన మస్కూరీ సాయిలు (65) మూడేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు. సదరం సర్టిఫికెట్‌లో 90 శాతం వికలాంగునికిగా ఉన్న మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పెన్షన్ రావటం లేదని బాధితుడు ప్రజాపక్షంతో తన గోడును వినిపించాడు. భార్యతో వచ్చి ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. కుటుంబాన్ని పోషించే కుమారుడు చనిపోవటంతో పాటు తనకు ప్రమాదంలో కాలును కోల్పోవడం జరిగిందని, కుటుంబ బాధ్యత కష్టంగా మారిందని పంచాయతీ సెక్రటరీ మండల అధికారులను ఎన్నిసార్లు కలిసినా ఫలితం లేకుండా పోయిందని, జిల్లా అధికారులు అందించి పెన్షన్ ఇవ్వాలని కోరారు. వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అర్హుడనని అయినా కూడా ఏ పెన్షన్ ఇవ్వటం లేదని బాధితుడు వాపోవడం గమనార్హం.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




**ప్రజాపక్షం/బోధన్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విఠల్ తెలిపారు. సోమవారం బోధన్ మండలంలోని పెగడపల్లిలో గ్రామ రైతు వేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సదస్సులో 50మంది దరఖాస్తులు రైతుల నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కోటగిరి:** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని కోటగిరి మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో బిజెపి నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని, రెండు లక్షల పైన రుణం మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమది రైతు ప్రభుత్వమంటూనే , రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇకనైనా రైతుల సమస్యలను పట్టించుకోవాలని, వారికి రైతు భరోసా విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల బిజెపి అధ్యక్షులు నవీన్, నాయకులు జగదీష్, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టి నాయకులకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించండి: రాజునాయక్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ నాయకులకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షులు రాజునాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బంజారా, లంబాడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అదేవిధంగా ఎస్టీలకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాజునాయక్, మోహన్‌నాయక్, కైలాస్ నాయక్ పాల్గొన్నారు.

## రైల్వే గేట్ రూం లో గేట్‌మెన్ ఆత్మహత్య

**ప్రజాపక్షం/ఏడపల్లి:** నిజామాబాద్ జిల్లా నవీపేట్‌జాన్కంపేట్ రైల్వే స్టేషన్ల మధ్య విషాదం చోటుచేసుకుంది. సోమవారం తెల్లవారు జాము ప్రాంతంలో ఎల్సీ గేట్ నం. 189/ఈ వద్ద గేట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విజేంద్ర కుమార్ బైర్వ(29) ఆత్మహత్య చేసుకున్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ మాస్టర్ హరికృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజేంద్ర కుమార్ బైర్వ తాను విధులు నిర్వహించే గేట్ రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్ హుక్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. విజేంద్ర కుమార్ బైర్వ రాజస్థాన్‌లోని దసువా గ్రామానికి చెందిన వాడని తెలిపారు. సమాచారం తెలుసుకున్న నిజామాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ను ప్రారంభించారు. మృతుడి మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విజేంద్ర కుమార్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్ అంధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 64 మంది తమ సమస్యలపై అధికారులకు ధరఖాస్తులు అందజేశారు. జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి పర్వాతమ్మ తన 28 గుంటల వ్యవసాయ భూమికి సంబందించి భూ రికార్డులను సవరించి పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేయాలని కోరారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన ఉప్పల సాగర్ సర్వే నెంబ్లు 234, 237, 238, 241, 242, 243/ఎ249,250,251,257/ఎ,258,260/ఎ,261,262కు సంబందించి 1బి, 7బి రికార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జనగామ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన నీల సత్తమ్మ తన 29గుంటల భూమిని తన అక్క కుమారుడు మోసం చేసి పట్టా చేయించుకొని అబ్బందులు పెడుతున్నాడని, వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని, కోరారు. లింగాలఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన సాయిలు తన 27 గుంటల భూమి, ఆలాగే 23 గుంటల భూమి డిజిటల్ పెండింగ్‌లో ఉందని వాటిని సమరించి పిపిబి ప్రింటింగ్ ఇవ్వాలని కోరారు. తరిగొప్పుల మండలం కనీలకుంట గ్రామానికి చెందిన కలకుంట నర్సింహులు, తన ఒక ఎకరం 20 గుంటల భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నించడమే కాకుండా అక్రమ పద్ధతిలో అదనంగా భూమి రికార్డును నమోదు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు అధికారులతో సమీక్షించారు. సిఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని, జూన్, జులై, ఆగస్టు మాసం బియ్యం సరఫరా చేస్తున్నట్లు రేషన్‌కార్డు దారులకు చెప్పాలన్నారు. మూడు నెలల విషయం ఈ నెల 30వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతుందని, లబ్ధిదారులు రేషన్ షాపులకు వెళ్లి తీసుకునే విధంగా అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, డిపిఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డిడబ్ల్యూ ఫ్లోరెన్స్, డిసిఎస్ఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణా శిబిరాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మినిస్టేడియంలో వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు ముగిసినట్లు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, రెజ్లింగ్ కోచ్ మహేష్ శిక్షణలో మిని స్టేడియం నర్సంపేటలో మే 1వ తేదీ నుండి కొనసాగుతున్న వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు ముగియడం జరిగింది.. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రతి రోజు శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, అల్పాహారాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో క్రీడాకారులను అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో, మినీ స్టేడియం నర్సంపేటను అభివృద్ధి చేయాలన్న కృషితో నర్సంపేట మిని స్టేడియంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నటువంటి డివైఎస్ఓ సత్యవాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు వచ్చే క్రీడలకు సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చెన్నబోయిన రామదాసు, వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండేటి రవీందర్ గౌడ్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం బాధ్యులు నాదెం సంతోష్, పరికి ప్రశాంత్, వజ్జ రాజేష్, ఉరుసుల శేఖర్, కుంట విజేందర్, కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు

### బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిందని, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీని, సీతక్కను బద్నాం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని, ఇకనైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఇండ్లు ఇచ్చారో బిఆర్ఎస్ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై బురదల జల్లడం సరైన పద్ధతి కాదన్నారు. ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐటిడిఏ తరుపున 1500 ఇండ్లను మంజూరు చేయించిన ఘనత మంత్రి సీతక్కకు దక్కిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజాపాలనను, మంత్రి సీతక్కని కావాలని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం సమంజసం కాదని, అధికారులతో పారదర్శకంగా సర్వే చేయించి ఇందిరమ్మ ఇండ్లను ఇళ్లు లేని నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకున్నామని, కావాలని కాంగ్రెస్ పార్టీని, సీతక్కని బద్నాం చేయడానికి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇసుక దందా గత పదేండ్ల పాలనలో రోడ్లు ఖాళీ లేనంతగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని, అక్రమ ఇసుక రవాణా గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ఎంత లాభం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం గ్రామం లక్ష్మి పూర్ కి చెందిన లాడే మోహన్ రావు అనే రైతు తన ఎకరం పొలంలో నవధాన్యాలను నాటి సేంద్రియ వ్యవసాయం చేస్తుండగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసిఐ ప్రాజెక్ట్ మాస్టర్ ఫీల్డ్ ఆఫీసర్ వి. రఘు, క్షేత్ర సహాయకుడు బి. రాజేందర్ మాట్లాడుతూ..... రైతులు కంది, పెసర, మినుములు, గోధుమలు, బబ్బెర, మొక్కజొన్న, శనగ, ఉలువలు, రాగులు, గోదుమలు, జొన్నలు వంటి 9 రకాల పప్పుదినుసులు కలిపి ఎకరాకు సుమారు 10 కేజీలు చేనులో చల్లుకుని, పూత దశలో నేలలో కలియదున్నాలని అన్నారు. తద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరుగుతుందని, నేలలో నత్రజని 56 శాతం, భాస్వరం, 68, పోటాష్ 10 శాతం వరకు లభ్యమవుతాయని, బోరాను, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు పెరుగుతాయని తెలిపారు. నేలలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలిపారు. ఈ పద్ధతి పాటించడం వలన తన చేనులో వానపాములు వృద్ధి చెందాయని రైతు మోహన్ రావు వివరించారు. దీంతో భూమి సారవంతంగా మారి రసాయన ఎరువు లేకుండా పంట ఎక్కువ దిగుబడి తీయవచ్చని, సేంద్రియ వ్యవసాయంతో రైతులకు ఎంత లాభం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు, బిసిఐ సిబ్బంది మౌనిక, లత, రమేష్, మోహన్‌లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అందని ఇందిరమ్మ ఇళ్లు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నిరుపేద కుటుంబాలకు అందని ఇందిరమ్మ ఇళ్లని, అర్హులకు కాకున్నా పార్టీ అయితే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్న స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని కమలాపురంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని కూలీ చేసుకునే కుటుంబాలు చాలా ఉన్నాయని, వారు ఏం పాపం చేశారని విమర్శించారు. పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోతే కలెక్టర్‌ను కలిసి పేదవారికి న్యాయం చేయాలని కోరుతామన్నారు. సోమవారం పేదవారిని పట్టించుకోకుండా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కమలాపురంలో ముగ్గులు పోయడం బాధాకరమని, అర్హత కలిగిన చాలామంది పేదవారికి ఎందుకు ఇల్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణే సోమన్న, సలీంద్ర రాజు, బూరచందర్రావు, జుర్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ ఆయా లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి ఆమె పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదింటి వారి కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించిన శిక్షణ ఐఎఎస్ అధికారులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జనగామ జిల్లాలో శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యడ ప్రణయ్, సౌరభ్ శర్మ, హరీష్ చౌదరీ, క్యారలీన్, సలోనిలు సోమవారం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకోగా తహశిల్దార్ ఎండీ మోసిన్ ముస్తాబా వారికి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఆలయ ధర్మకర్త ఎల్బిబి ఫంక్షన్ హాల్ చైర్మన్ లగిశెట్టి బిక్షపతి వారితో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ట్రైనీ ఎస్ఐ సోని, పోలీస్ సిబ్బంది లక్ష్మి, ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు మల్లేష్, శ్రీధర్, సూర్య, రమేష్ నాయక్, నాగభూషణం, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు మెరుగైన విద్యా బోధనతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా డీసీఈబీ సెక్రటరీ, పాఠశాల హెచ్‌ఎం గారే కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడిబాట గ్రామసభలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుకుగాను సంవత్సరానికి రూ.1లక్ష 30వేలు ఖర్చు చేయడం జరుగుతుందని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఎంపీపీ పీఎస్ పాఠశాల హెచ్‌ఎం సతీష్, ప్రసాద్, ఏపీఎం కిరణ్‌కుమార్, పంచాయితి కార్యదర్శి వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు సునీత, సురేందర్, శర్మ, ప్రవీణ్, ప్రభాకర్, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.